


- కట్నేని వెంకటకృష్ణారావు

చిన్నప్పుడైతే బొమ్మలాటలూ, గుజ్జనగూళ్ళూ లాంటి ఆటలు ఆడుకుంటూ చాలా సన్నిహితంగా, అంటే ఒకరి నొకరం క్షణం కూడా విడువకుండా తిరిగాము కాని, అనసూయ పెళ్ళయ్యాక నేను ఆమెని చూసింది మూడే మూడుసార్లు. మూడోసారి చూసినప్పుడు మాత్రం ఆమెను ఒక డాక్టరుగా మృత్యుముఖం నుంచి ఎలాగైనా కాపాడా లనుకుంటూ, చేసేవి విఫల ప్రయత్నాలు అన్ని తెలిసీ, ప్రయత్నించి చివరకు ఆమె ముఖం మీదకు తెల్లగుడ్డను లాగవలసిన వాణ్ణీ నేనే అయ్యాను.

అనసూయ తండ్రికి నలుగురు సంతానం. ఆ నలుగురూ ఆడపిల్లలే. ఆ నలుగురిలోనూ అనసూయే పెద్దది. చిన్నప్పటీనుంచీ అనసూయతో జత అయి వాళ్ళింట్లో ఒకడిగా మెసిలానేమో - వాళ్ళ పరిస్థితులు నాకు బాగా తెలుసు. మధ్య తరగతిలో కింది మెట్టుకు చెందిన వాళ్ళు. అయినా ఇంటికి పెద్దపిల్ల అనేమో తమకంటే కాస్త పెద్ద స్థాయి సంబంధమే తెచ్చి ఉన్నంతలో వైభవంగానే అనసూయ పెళ్ళి జరిపించారు. అప్పటికి నేను గుంటూరులో హౌస్ సర్జన్‌గా ఉంటున్నాను. మగపిల్లలు లేని అనసూయ తల్లిదండ్రులు నన్నే వాళ్ళ స్వంత కొడుకుగా చూసుకునేవారేమో, ఆ పెళ్ళి పెత్తనం అంతా నాకే అప్పచెప్పారు.

ఆ పెళ్ళిలోనే పెళ్ళికొడుకు తరఫు వారి పద్ధతి నాకు నచ్చలేదు. చీటికీ మాటికీ అలగడాలు, ఆడపిల్ల వారి పరిస్థితి ఎలా ఉంటుందో అని ఏమాత్రం ఆలోచించకుండా నిమిషాని కొకసారి అది కావాలి, ఇది కావాలి అని పీడించుకుతినడం, అడిగిన వన్నీ అమర్చినా అర్థమైన వంకలూ పెట్టడం - ఇవన్నీ నాకు చాలా చిరాకు తెప్పించాయి. మనసు ఉండబట్టక నా చిరాకుని అనసూయ దగ్గర వ్యక్తం చేస్తే- "అవన్నీ వాళ్ళ హక్కులు కృష్ణా" అంది తేలిగ్గా నవ్వేస్తూ. నాకు ఒళ్ళు మండింది. పెళ్ళి కార్యక్రమం ముగిసిపోయి "అమ్మయ్య" అని తేలిగ్గా ఊపిరి పీల్చుకోబోతుండగా పెళ్ళికొడుకు అలకపాన్పెక్కాడనే వార్త పిడుగులా వినిపించింది. పడుతూ లేస్తూ అక్కడికి చేరుకున్నాను.

పెళ్ళికొడుక్కు స్కూటర్ కావాల్ట. వీలు వెంబడి తప్పక కొనిస్తానని అనసూయ తండ్రి బతిమాలుకుంటున్నాడు. ఎందరో ఎన్నో విధాల నచ్చచెప్పాక ఆరు నెలల్లోగా స్కూటర్ కొనిచ్చే షరతుమీద అలకపాన్పు దిగాడు. మొత్తానికి ఈ పెళ్ళి జరిగేసరికి వంద పెళ్ళిళ్ళు జరిపినంత అనుభవం వచ్చేసింది నాకు.

ఓ నెల గడిచిం దనుకుంటాను.

ఒక రోజున అనసూయను తీసుకుని ఆమె తండ్రి గుంటూరు హాస్పిటల్‌కు వచ్చారు- "చిన్న ఆపరేషన్ చేయించాలోయ్ రాజా" అంటూ.

ప్రశ్నార్థకంగా చూశాను.

"అదే - అమ్మాయి చేతికి ఆరు వేళ్ళున్నాయి కదా. చిన్నప్పుడేదే అదృష్టం, అదృష్టం అంటూ అలానే ఉంచేశాం. ఇప్పుడు అల్లుడిగారికి అలా ఆరు వేళ్ళు ఉండడం నచ్చలేదుట. వెంటనే ఆరో వేలు తీయించేయమని చెప్పి అమ్మాయిని ఇంట్లో దిగబెట్టేసి వెళ్ళిపోయారు" అన్నా డాయన.

"అయితే ఆరో వేలు తీయించుకుంటా నంటావా?" అన్నాను అనసూయతో.

తలూపింది - 'మా ఆయన ఆనందమే నా ఆనందం కదా !' అన్నట్టుగా ముఖం పెట్టి.

నే నింకేం మాట్లాడలేదు 'ఔరా ! ఈ దేశంలో భర్తలకు భార్యల మీద ఎంత అధికారం ఉందీ' అనుకున్నాను మనసులోనే. అయితే ముందు ముందు ఇంకా ఆశ్చర్యపోవలసి వస్తుందని మాత్రం ఏమాత్రం అనుకోలేదు.

మొత్తానికి అనసూయ ఆరో వేలు తీసేయడం జరిగిపోయింది. అనసూయ కాపురానికి వెళ్ళింది. అయితే అనసూయ కాపురం ఏమంత సజావుగా సాగడంలేదని మాత్రం నాకు తెలుస్తూనే ఉంది. అలకపాన్పు మీద వాగ్దానం చేసిన స్కూటర్ వెంటనే తీసుకురమ్మని ఆమె భర్త గొడవ ప్రారంభించాట్ట. కొత్త మోజు తీరగానే అనసూయను నానా బాధలూ పెడుతున్నాడనీ, అతనికి తోడు ఆమె అత్తగారూ, ఆడబిడ్డలూ కూడా ఆమెని చిత్రహింసలు పెడుతున్నారనీ విని చాలా బాధపడ్డాను.

బయటివాడిని నాకే ఇంత బాధగా ఉంటే అనసూయ తల్లిదండ్రులకు ఎంత బాధగా ఉంటుందో ఊహించండి. అనసూయ తండ్రి తల తాకట్టుపెట్టినంత పని చేసి డబ్బు సంపాదించి అల్లుడికి స్కూటర్ కొనిపెట్టాడు చివరకు. ఇంతటితో అయినా ఆమె కష్టాలు తీరిపోతాయేమోనని మేం అనుకున్నాం. కాని అది నిరాశే అయింది.

మళ్ళీ నెల గడవకుండానే అనసూయను పుట్టింట్లో దింపి వెళ్ళిపోయాడు ఆమె భర్త - టీ.వీ., ఫ్రిజ్ కొనిస్తే గాని ఆమెను తిరిగి కాపురానికి తీసు వెళ్ళనంటూ. ఆమె భర్త ఆమెను పుట్టింట్లో దిగవిడిచి వెళ్ళిన మర్నాడే అనసూయను ఆమె పెళ్ళైన తరువాత రెండోసారి చూశాను.

అనసూయ బాగా పాడైపోయింది. తెల్లగా, బొద్దుగా ఉండే ఆమె చాయ తగ్గి, అస్థిపంజరంలా తయారైంది. ఆమె చలాకీతనమంతా ఎక్కడికి పోయిందో గాని చాలా డల్‌గా కనిపించింది. ప్రపంచంలోని దిగులంతా ఆమె కళ్ళలోనే చూడగలిగాను. అన్నిటికన్నా ముఖ్యమైంది ఆమె నుదుటిమీద పెద్ద బాండేజి ఉంది. ముఖమంతా కమిలిపోయింది. ఆ బాండేజీ ఏమిటని నేను గుచ్చి గుచ్చి అడిగినా అనసూయ ఎప్పటికప్పుడు

## న్యాయదర్శనం

### లిమిటేషన్ చట్టంపై కేరళ హైకోర్టు తీర్పు

జేమ్సు, అతని మిత్రుడు కలిసి బాంకు ఆఫ్ ఇండియా నుండి 1973లో అప్పు తెచ్చుకున్నారు. 1976లో ఒక తడవ, 1979లో రెండవ తడవ కొంత చెల్లు చేశారు. దాని మీద వ్రాత మాత్రం వారిది కాదు. సంతకం వారిదే. తరువాత ఏమీ డబ్బు చెల్లించకపోతే బాంకు వారు కోర్టులో దావా వేశారు వీ రిరువురి మీద. రెండవ అతను ఎక్సపార్టీ అయినాడు. జేమ్సు తాను ఋణం తీసుకోలేదు పొమ్మన్నాడు. బిల్లు మీద సంతకం కూడా తనది కాదన్నాడు. క్రింది కోర్టు ఋణం తీసుకున్న మాట నిజమో, అబద్ధమో తెల్పకుండా చెల్లు వ్రాత జేమ్సుది కాదని, అందుచేత అతను సంతకం పెట్టినా లిమిటేషను ఆక్టులో చెప్పినట్లుగా "ఎక్నాలెడ్జిమెంటు" క్రిందకు రాదని అందుచేత అప్పు తీసుకున్న తారీఖు నుండి చూస్తే దావా లిమిటేషను పట్టి పోయిందని తీర్పు చెప్పి దావాను కొట్టివేసింది. దాని మీద బ్యాంకువారు హైకోర్టులో రివిజను వేశారు.

లిమిటేషను చట్టంలోని 18వ సెక్షను క్రింద పార్టీయే చెల్లు వ్రాయనవసరం లేదని, వ్రాత ఎవరి దయినా పరవాలేదని సంతకం మాత్రం ఉండాలని-ఇందులో సంతకం జేమ్సు దని తేలినప్పుడు లిమిటేషను పొడిగింపబడుతుందని తీర్పు చెప్పి రికార్డును క్రిందకు పంపి తతిమా వివాదంశాల మీద తీర్పు ఇవ్వమని క్రింది కోర్టును ఆదేశించింది కేరళ హైకోర్టు.

- ఎమ్.ఎస్. శర్మ

మాట మార్చేసిందే కాని జవాబివ్వలేదు. ఆ తరువాత ఆమె తల్లి చెప్పింది విషయం.

"అనసూయ గతి ఇలా అయిపోయింది నాయనా ! అల్లుడు అమ్మాయిని నానా హింసలు పెడుతున్నాట్ట. ఈ టీ.వీ., ఫ్రిజ్జూ కావాలని పదిహేను రోజుల్నుంచీ ఒకటే గొడవట. అమ్మాయికి ఇక్కడి మా పరిస్థితులూ తెలుసు కనుక మా వాళ్ళు అవి కొనలేరని చెప్పేసిందట. అల్లుడు సాధించి సాధించి చివరకు నిన్న అమ్మాయి తలను గోడకేసి కొట్టాట్ట. నుదురంత చిట్లిపోయింది. అసలు ఆ ముఖం చూడు ఎలా ఉందో ! వాళ్ళ అత్తగారి బుగ్గపోట్లతో, మొగుడి గిల్లులతో, రక్కులతో ఎలా కమిలిపోయిందో ! ఇంతకీ ఆ నుదురంత అలా చిట్లిపోతే ఏం చేశారో తెలుసా నాయనా? కనీసం డాక్టర్కైనా చూపించకుండా కాస్త కాఫీ పొడి అద్ది అలాగే తీసుకువచ్చి ఇక్కడ దిగవిడిచి టీ.వీ., ఫ్రిజ్జూ తీసుకునే మళ్ళీ తన గడప తొక్కమని చెప్పి వెళ్ళిపోయాడు అల్లుడు. నిన్న ఎంత బీభత్సంగా ఉందనుకున్నావు అమ్మాయి? జ్వరంతో ఫెళఫెళలాడిపోతోంది వళ్ళు. దానికితోడు ఆ గాయం ఒకటి కదా ! వెంటనే ఆవసోపాలు పడుతూ డాక్టరు దగ్గరకు తీసుకుపోయి చూపించాం. ఆయన ఆ బాండేజీ కట్టి మందు లేవో ఇచ్చారు. ఇంతకీ అసలు వాళ్ళు మనుమలే అంటావా బాబూ" అంటూ.

అనసూయ ఇదంతా వినలేనట్టు మధ్యలోనే ఆ గదిలోంచి వెళ్ళిపోయింది.

ఆమె తల్లి మళ్ళీ చెప్పుకొచ్చింది.

"ఇదీ వరస బాబూ. మొగుడిమీద ఈగ వాలనివ్వదు నిన్నటికి నిన్న ఏం జరిగిందే, ఆ గాయ మేమిటే అంటే చెప్పిందా అసలు. గడప తగిలిందని ఒకసారీ, గోడ తగిలిందని ఒకసారీ, కాలు జారి పడ్డానని ఒకసారీ చెపుతుందే కాని మొగుడు కొట్టాడనీ, అత్త బుగ్గపోట్లు పొడిచిందనీ చెప్పదే. బుజ్జగించి, బుజ్జగించి అడగగా, అడగగా చివరకు చెప్పలేక చెప్పింది. 'అస లిదంత ఏమిటి - మీరు మనుమలా? పశువులా?' అని అడిగొస్తానని వాళ్ళ నాన్నగారు అంటే వద్దు వద్దంటూ తనమీద ఒట్లు పెట్టుకుంటోంది. ఏం చేసేదో పాలుపోవటంలేదు నాయనా."


నాకు మతిపోయింది. ముందు గదిలోకి పోయి అనసూయ దగ్గర కూర్చున్నాను, అనసూయ పెద్ద చెల్లెలు తెచ్చి ఇచ్చిన కాఫీ తీసుకుంటూ.

చాలాసేపటి తరువాత అంది అనసూయ - "అమ్మ ఏదో చెప్పిందని ఆయన్ని చెడ్డవాడనుకోకు కృష్ణా. ఆయన చాలా మంచివారే, ఏదో కోపం వచ్చినప్పుడు అలా ప్రవర్తిస్తారు గాని."

నాకు చిర్రెత్తింది. 'నీ మొగుడి మంచితనం మండినట్టే ఉంది' అని మనసులో అనుకొని "నే నోసారి మీ ఆయనతో మాట్లాడా లనుకుంటున్నాను" అన్నాను.

"భార్యా భర్తల మధ్య అనేక వ్యవహారా లుంటాయి. ఎన్నో చిన్న చిన్న దెబ్బలాటలు, పొరపొచ్చాలు వస్తుంటాయి. అవే సర్దుకుపోతుంటాయి కూడా. మధ్యన బయటివాళ్ళు కలగచేసుకోకూడదు. అయినా ఆయన్ని ఎవరైనా ఒక మాటంటే అది న న్నన్నట్టు కాదా?" అంది తలొంచుకుని నేల వంక చూస్తూ.

షాక్ తిన్నాను నేను. నిన్నగాక మొన్న ఎవడో కోన్కిస్కాగాడు మొగుణ్ణంటూ రాగానే, చిన్నప్పటి



నుంచి ఇరట్లో ఒకడిగా మసలిన నన్ను బయటివాడి నంటూ అనేసరికి చాలా బాధ కలిగింది ఆమె ఇంకా ఏదో చెప్పబోతున్నా వినిపించుకోకుండా లేచి వినురుగా వచ్చేశాను. ఆ తరువాత మళ్ళీ వాళ్ళ ఇంటివైపు వెళ్ళలేదు.

వాళ్ళ ఇంటివైపు వెళ్ళకపోయినా అనసూయ విషయం అప్పుడప్పుడూ ఎవరి ద్వారానో తెలుస్తూనే ఉంది. ఈసారి ఆమె తండ్రి డబ్బు సంపాదించలేకపోయాడు. అనసూయ సంవత్సరంపైగా పుట్టింట్లోనే ఉండిపోయింది. ఆ తరువాత పెద్దమనుషులు ఆమె అత్తవారితో రాయబారాలు జరిపి ఆమెని అత్తవారింట్లో దిగవిడిచి వచ్చారు.

ఆ తరువాత మూడు నెల్లకు అనసూయను ఆమె పెళ్ళయ్యాక మూడోసారి చూశాను. అదే ఆఖరి చూపుకూడా. ఒళ్ళంతా కాలిపోయి గంటకో, రెండు గంటలకో చనిపోయే స్థితిలో ఉండగా అనసూయ అత్తవారి పక్కింటి వాళ్ళు ఆమెని నా హాస్పిటల్‌లోనే చేర్చారు. వాళ్ళు చెప్పింది విన్నాక నా రక్తం మరిగిపోయింది. విషయం క్లుప్తంగా ఇది.

ఈ మూడు నెలల్లో అనసూయ అత్తవారింట్లో నరకం చూసిందట. ఇక అనసూయ ద్వారా ఏమీ రాదనుకున్నాక, అనసూయకు పిల్లలు పుట్టలేదనే వంకతో కొడుక్కి మళ్ళీ పెళ్ళి చెయ్యాలని ప్రయత్నాలు ప్రారంభించిందట వాళ్ళత్త. భర్తా, అత్తా, ఆడపడుచులూ పెడుతున్న కష్టాలను మౌనంగా భరిస్తూ వెట్టిచాకిరీ చేస్తున్న బానిసలా, అంతకన్నా హీనంగా గడిపిందట అనసూయ ఈ మూడు నెల్లూ. ఏం జరిగినా తనలో తనే కుమిలిపోయేదే:కాని వస్నెత్తి ఇరుగు పొరుగుల్లో ఒక్కరికి కూడా తన బాధ చెప్పుకొనేది కాదుట. దానికి తోడు అనసూయ అత్తా ఆడపడుచులు పరమగయ్యాళులు కావడంతో ఇరుగు పొరుగులకు 'ఇదేమిటమ్మా' అని వాళ్ళని మందలించగలిగే ధైర్యం లేకపోయింది.

ఇక ఎన్ని బాధలు పెట్టినా అనసూయ ఇల్లు వదిలిపోదు - అని తెలిసిపోయింది అత్తింటి



వాళ్ళకు. అటు చూస్తే పెళ్ళాం ఉండగా పిల్ల నివ్వడానికి ముందుకు రావడంలేదు ఎవరూ. చివరకు అనసూయ చస్తే గాని లాభం లేదనుకున్నట్టున్నారు. అలా అనుకున్నాక ఒక రోజు అనసూయ మీద కిరసనాయిల్ పోసి నిప్పంటించేశాట్ట భర్త. అనసూయ కేకలు విని ఇరుగు పొరుగులు సహించలేక, అడ్డుపడుతున్న అత్తనీ, ఆడపడుచుల్నీ భర్తనీ దాదాపు బలవంతంగానే పక్కకు తోసేసి అనసూయ ఒంటిమీద మంటలు ఆర్పి తీసుకొచ్చి నా హాస్పిటల్‌లో చేర్చారు.

ఇక అనసూయ ఎలాగూ బతకదని ఒక డాక్టర్‌గా నాకు తెలిసిపోయింది. ఆమె నిండు జీవితాన్ని బుగ్గిపాలు చేసిన ఆమె భర్తనూ, అతని వాళ్ళనూ ఊరికే వదలకూడదనుకున్నాను. చట్టం ద్వారా వాళ్ళను శిక్షించా లనుకున్నాను. వెంటనే అనసూయ నుండి మరణ వాఙ్మూలం తీసుకోవడానికి మేజిస్ట్రేట్‌గారికి ఫోన్ చేసి రప్పించాను. ఆ జ్యూరిస్ డిక్షన్ పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్‌గార్ని పిలిపించాను.

అనసూయ తల్లిదండ్రులకు కబురు అందినట్టుంది. వాళ్ళూ గొల్లుమంటూ వచ్చారు.

అనసూయకు స్పృహ తెప్పించడానికి ప్రయత్నాలు సాగించాను. దాదాపు గంటన్నర పోరాటం తరువాత అనసూయ కళ్ళు తెరిచింది.

"చెప్పమ్మా. ఎవరు ని న్నిలా చేసింది?" మేజిస్ట్రేట్‌గారు అడిగారు నేను మాట్లాడవచ్చని చెప్పాక.

అనసూయ బలహీనంగా నవ్వింది. మాట మాట కూడదీసుకుంటూ చెప్పింది. "న న్నెవరూ చంపాలని ప్రయత్నించలేదు. న న్నెవరూ చావమనీ ప్రోత్సహించలేదు. నా అంతట నేనే... అవును నేనే చచ్చిపోవాలని కిరసనాయిల్ పోసుకొని నిప్పంటించుకున్నాను."

అందరం తెల్లబోయాం. ఆమె చెపుతోంది అబద్ధమని తెలుసు. కాని ఆమె మరణశయ్యమీద ఉండీ కూడా అలా చెబుతుంటే తెల్లబోవడం కంటే ఏం చెయ్యగలం?

"ను వ్విలా చెప్పినంత మాత్రాన నీ భర్త తప్పించుకుంటా డనుకోకు. మీ ఇరుగు పొరుగు వాళ్ళందరూ నీమీద కిరసనాయిల్ పోసి అంటించింది నీ భర్తే అని సాక్ష్యం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. నువ్వు కాదన్నా అతనికి శిక్ష పడి తీరుతుంది. అందుచేత నువ్వు నిజం చెప్పెయ్. మృత్యుముఖంలో ఉండి కూడా అబద్ధం చెప్పకు." ఈసారి కాస్త కఠినంగా అడిగారు మేజిస్ట్రేట్‌గారు.

అనసూయ కళ్ళలో ఒక్క క్షణం ద్వైధీభావం కదలాడింది. కాని అంతలోనే "నేను అబద్ధం చెప్పడంలేదు. ఎవరి బలవంతం లేకుండా నా అంతట నేనే, ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఇలా చేశాను. నా చావుకి నేను తప్ప ఎవరూ కారకులు కాదు" అంది కచ్చితంగా.


ఇంకా ఎన్నో విధాలా ప్రయత్నించారు మేజిస్ట్రేట్‌గారు.

ఎన్ని చెప్పినా, ఎలా చెప్పినా ఎప్పటికీ అదే జవాబిస్తోంది అనసూయ.

## సాకార స్వప్నం

కూలిపోయిన జీవితాల్లో
కుప్పలుగా చేదు అనుభవాలు
గుట్టలుగా ఛిన్నాభిన్నమైన కలలు
ఆ మిగిలిపోయిన శిథిలాలని
దాటుకుంటూ నడుస్తూ
విషాదాల అగాధాల్లోంచి వస్తూ లేస్తూ
కన్నీళ్ళ అలల్లోంచి కొట్టుకుంటూ వెళ్తూ
రక్తం చిందుతున్న కాళ్ళని కాదంటూ
పుళ్ళు పడుతున్న పాదాలని చూడకుండా,
తుప్పు పట్టిన జ్ఞాపకాలు తోడుగా
టప్పున రాలే కన్నీళ్ళు వెంట రాగా
ఈ కొండల చాటునుంచి
ఆ నీలాకాశం అంచునుంచి
ఈ మబ్బుల తెరల్లోంచి
దూరంగా... దూరంగా...
చెదలు పట్టిన భూమికి దూరంగా
పురుగుల్లాటి మనుషులకి దూరంగా
పావులకి పాపాలకి దూరంగా
కక్షలకి కార్పణ్యాలకి దూరంగా
ఈ ప్రపంచానికి అవల తీరాన
ఆ నింగీ నేలా కలిసే చోటనుంచి
కొలమానం లేని కాలం నుంచీ
లోతుల్లోకి పాతుకుపోయిన
కుళ్ళు వ్యవస్థల్లో అమాయకంగా
కుళ్ళిపోయిన శరీరాల్లోంచి
కళ్ళు మూసుకుపోయిన
ఒళ్ళు మరిచిపోయిన
పెద్దోళ్ళకి శరీరాల్ని ధారపోసిన
మాందంలేని ఎముకల గూళ్ళలోంచి
ప్రజ్వరిల్లుతున్న ఆకలి మంటల్లో
మలమలా మాడిన శరీరాల్లోంచి
నల్లగా మారిన శరీరాల్లోంచి
వికృతమైపోయిన శరీరాల్లోంచి
లెక్కలేనన్ని ఆత్మలు లేచి
ఒక్కసారిగా-
దిక్కులు పిక్కటిల్లేలాగా
ఒళ్ళు జలదరించేలాగా
రమ్మంటున్నాయి ఆ లోకానికి.
అందమైన చంద్రుళ్ళూ వద్దు
గాలీ నీరూ ఆకాశం నక్షత్రాలు
పొగమంచులో ఉదయాలు
చిరుచీకట్లలో సాయంకాలాలు వద్దు
అన్నీ, తరతరాలుగా
రక్తంతో రాసిన విషాద చరిత్రలే
మసిబారిన గోడలకి
వెలగని పొయ్యిలకి
ఆగిపోతున్న గాలికి
రాదింక కన్నీళ్ళు.
ప్రతీ మనిషి ఓ వేదాంతి
ప్రతీ మనిషిలోను ఓ కవి.
వీస్తున్న గాలిలో వినపడేవి
కదిలే ప్రకృతిలో కనపడేవి
జీవనసత్యాలు.
గుండె కదిలితే అమృతం
గొంతు పలికితే సంగీతం
తెలీని శక్తిలోంచి వస్తున్న నీడలతో
తెలీని పరిసరాల్లో తేలుతు
తెలీని ప్రపంచంలోకి - సాకార స్వప్నలోకంలోకి
అది సమతాలోకమే
అది మమతా లోకమే
అది మానవతా లోకం

-గంటి భానుమతి




ఇక లాభంలేదనుకొని మౌనం వహించారాయన.

"మిమ్మల్ని మీ భర్త అతని తరవు వాళ్ళు బాగా హింసించేవారని మీ ఇరుగు పొరుగు వాళ్ళు చెప్తున్నారు. వాళ్ళు చెప్పేది నిజమే కదూ?" ఇన్‌స్పెక్టర్‌గారు అడిగారు తనూ తన ప్రయత్నం చేస్తూ.

"అబద్ధం" అంది అనసూయ.

"మరి ఎవరూ ఏమాత్రం మిమ్మల్ని హింసించనప్పుడు, ఏ బాధలూ మీకు లేనప్పుడు మీరు ఆత్మహత్య చేసుకోవడానికి ఎందుకు ప్రయత్నించారు?" మళ్ళీ అడిగా రాయన.

"అందుకు నా కారణాలేవో నా కున్నాయి. అవి మీకు చెప్పవలసిన అవసరంలేదు. ఇంతకూ నా చావుకు మాత్రం నా భర్త గాని, ఆయన తరవువాళ్ళు కాని, ఇంకెవరైనా కాని ఏమాత్రం బాధ్యులు కారు. అంతే !" అంది అనసూయ ఇక మాట్లాడేది ఏదీ లేనట్టు కళ్ళు మూసుకుంటూ.

నిస్సహాయంగా భుజాలెగరేసి బయటికి నడిచారు వాళ్ళు.

ఇక మిగిలింది నే నొక్కణ్ణే. అప్పుడు నా మనసెలా ఉండి ఉంటుందో ఊహించుకోండి.

నీరసంగా వణుకుతున్న పెదవులతో నవ్వింది అనసూయ. ఏదో చెప్పాలనుకుంటోం దామె. కాని ఆమె పరిస్థితి అందుకు సహకరించడంలేదు. యాంత్రికంగా ఇంజక్షన్ చేశాను.

కొన్ని నిమిషాల అనంతరం నీరసంగా చెప్పింది అనసూయ. "నీకు నామీద చాలా కోపంగా ఉందని తెలుసు కృష్ణా ! కాని ఈ దేశంలో స్త్రీకి భర్తే సర్వస్వం. భర్త ఎలాంటి వాడైనా అతన్ని సేవించడమే భార్య విధి - అని మన వేదాలు చెప్తున్నాయి. ఒక్క విషయం చెప్పనా? భర్త కోరికలు తీర్చి, అతన్ని సుఖపెట్టలేని స్త్రీ భర్త ద్వేషానికి అనుక్షణం గురి అవుతూ జీవించడం ఎందుకు? ఎలాగూ జీవించడం అనవసరమనుకున్నప్పుడు భర్త చేతుల్లో చావడంకంటే మంచి చావు మరొక టుంటుందా? ఇంతకీ నామీద కిరసనాయిల్ పోసి నిప్పంటించినవాడు నా భర్తే. అందుకు అతనికి సహకరించినవారు, ప్రోత్సహించినవారు నా అత్తా ఆడపడుచులే. నీకు అబద్ధం చెప్తే నా ఆత్మకు శాంతి ఉండదు కనుక నీ కీ విషయం చెప్తున్నాను. ఇందాక మేజిస్ట్రేట్‌గారి దగ్గర మాత్రం ఎందుకు అబద్ధం చెప్పా వంటావేమో? నన్ను చంపినవాడు నా భర్తే అని ఏ భారత స్త్రీ చెప్పుకోగలదు? తను నాశనమైనా తన భర్త సుఖంగా ఉండాలనుకొంటుంది ఈ దేశపు స్త్రీ. ఈ దేశపు స్త్రీ అలాగే ఉండాలని బోధిస్తున్నాయి గదా మన వేదాలూ, పురాణాలూ..."

ఆమె మాటలు ఆగిపోయాయి. ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

నిశ్చేష్టుడినై అలాగే నిలబడిపోయాను మేజిస్ట్రేట్‌గారూ, ఇన్‌స్పెక్టర్‌గారూ. లోపలి కొచ్చి పలకరించేవరకూ.

ఇక్క డొక విషయం చెప్పాలి మీకు. తాము ఉండగా అనసూయ ఎలాగూ నిజం చెప్పదని బయటకు వెళ్ళినట్టే వెళ్ళి, అనసూయకు కనిపించకుండా వచ్చి తలుపు పక్కనే నిల్చున్నారు ఆ ఇద్దరూ. వాళ్ళు ఊహించినట్లుగానే అనసూయ తన మీద కిరసనాయిల్ పోసి నిప్పు అంటించింది తన భర్తే అని నాతో చెప్పింది. నాతో అనసూయ అన్న ప్రతి మాటా వాళ్ళు రికార్డు చేశారు.

ఆ తరువాత అనసూయకు తెలియకుండా ఆమె నుంచే సేకరించిన మరణ వాఙ్మూలం ఆధారంగా, అనసూయ అత్త వారింటి ఇరుగు పొరుగుల సాక్ష్యాలు ఆధారంగా ఆమె భర్తకూ, అతని తల్లికీ కోర్టు తగిన శిక్షలు విధించింది. ఆడపడుచుల్ని మాత్రం హెచ్చరించి వదిలేసింది.

అయితే ఇప్పటికి కూడా న న్నొక సందేహం బాధిస్తుంటుంది. అనసూయ అలా నాశనమైపోయింది - ఆమె అమాయకపు పతిభక్తి వల్లనా, లేకపోతే తరతరాలుగా భారత స్త్రీలో పతివ్రత అనే అందమైన పదం చాటున జీర్ణించుకుపోయిన చేతకానితనం వల్లనా - అని. ఈ సందేహం ఎలా ఉన్నా అనసూయ గుర్తొచ్చినప్పుడల్లా 'ఓ' భారతదేశపు పతివ్రతా ! నీకు నా జోహార్లు' అనుకుంటుంటాను వ్యంగ్యంగా, బాధగా. 'పతివ్రత' అనే మాట వింటే చాలు నాకు అనసూయ గుర్తుకు వస్తుంది.

ఇంత చెప్పి ఇంకొక విషయం చెప్పకపోతే నా మనసు ఆగేట్టులేదు. నే నిప్పుడు అనసూయ తల్లిదండ్రులకు శత్రువునైపోయాను. అనసూయ భర్త తమ మీద కేసు ఉపసంహరించుకుంటే, అనసూయ పెద్ద చెల్లెల్ని కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుంటానని మామగారికి - అంటే అనసూయ తండ్రికి రాయబారం పంపాట్ట. అనసూయ తండ్రి అందుకు ఒప్పుకొని నా దగ్గరకు వచ్చి కేసు ఉపసంహరించుకోమనీ, కనీసం అనసూయ కేసు విషయంలో తప్పుడు సాక్ష్యం చెప్పమనీ లేదా సాక్ష్యం ఇవ్వకుండా తప్పించుకోమనీ చాలా బతిమాలాడు. దానికి నేను అంగీకరించలేదు. దానితో ఆయనకు చాలా కోపం వచ్చి నన్ను ఇష్టంవచ్చినట్టు తూలనాడి వెళ్ళిపోయాడు. చివరకు కోర్టులో కూడా సాక్ష్యం చెప్పలేదు అనసూయ పుట్టింటివాళ్ళు.

*

# వ్యాయామం క్రీడలు



క్రీడారంగం పోటీల్లో పాల్గొనాలనే అభిలాష ఉంటే వయస్సు అడ్డు రాదు. భగవంతుడు ఓపిక ఇచ్చినంతకాలం క్రీడారంగాన్ని వదిలిపెట్టరు. అటువంటి వారిలో చెప్పదగిన ప్రముఖ బిలియర్డ్స్ క్రీడాకారులు స్వర్గీయ వింజమూరి శ్రీనివాసాచారి. చిన్నప్పటి నుండి బిలియర్డ్స్ క్రీడలో కృషి చేసి, మద్రాను రాష్ట్ర ఆటగాళ్ళలో ప్రముఖ స్థానం ఆక్రమించారు. అనేక వందల పోటీల్లో పాల్గొని సుమారు 50 పోటీలలో బహుమతులను పొందారు. వీరి ప్రావీణ్యాన్ని బట్టి 1951, 52, 53 సంవత్సరాలు మద్రాను రాష్ట్ర ఆటగాళ్ళలో అయిదవ వారుగా నిలబడ్డారు. అప్పటి నుండి రాష్ట్ర పోటీల్లో నిర్విరామంగా పాల్గొన్నారు. 80 సంవత్సరాలు వచ్చినా 1980వ సంవత్సరం గుంటూరులో జరిగిన బిలియర్డ్స్ పోటీలలో పాల్గొన్నారు. వీరు క్రీడాకారులే కాకుండా వేణుగాన విద్వాంసులు కూడా. అనేక గానకచేరీలు కూడా చేశారు. 1984లో గుంటూరులో స్వర్గస్థులైనారు.